

# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

మంగళవారం 17 సెప్టెంబర్ 2024

4 పేజీలు




## దుర్గగుడిలో..అర్చకుల

# గోల్మాల్ గోవిందా..!



గత కొన్ని రోజులుగా విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చిన అర్చకులు గర్భగుడిలో విధులు చేయకూడదు అని ధార్మిక పరిషత్తులో ఆదేశాలు ఉన్నాయని ఆధారాలతో సహా మనం దినపత్రిక కథనాలు ప్రచురించినా గాని ఆలయ ఈవో రామారావు వారిపై చర్యలు తీసుకు పోగా కనీసం విచారణ కూడా జరిపించలేదు.

**విజయవాడ, సెప్టెంబర్ 16, మనం న్యూస్ :** గత సంవత్సరం 2023 దేవి శరన్నవరాత్రోత్సవాల సమయంలో విజయవాడ నగరానికి చెందిన ఒక వ్యాపారవేత్త నందకిషోర్‌ను అర్చక సిబ్బంది తప్ప ఏ ఇతరులు వెళ్లకూడని అమ్మవారి గర్భగుడిలోకి గర్భగుడిలో విధులు చేయుచున్న అర్చకులు ఆ వ్యాపారస్తుడిని గర్భగుడిలోకి ప్రవేశపెట్టారు అంటూ ఒక ప్రముఖ ఛానల్లో వార్తలు ప్రసారమయ్యాయి. అప్పుడు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, ఆలయ ఈవో రామారావు హఠాత్తుగా అప్పటికప్పుడు ఒక విచారణ కమిటీని వేశారు. ఆ కమిటీ వేసిన కొద్ది రోజుల తరువాత ఈ సంఘటన మీద గర్భగుడిలో విధులు నిర్వహించే ఇద్దరు అర్చకులను ఉప ఆలయాలకు విధులు నిర్వహించే విధంగా కేటాయించటం జరిగింది. అలా మార్పులు చేర్పులకు గురయిన అర్చకులలో ఎన్.కార్తీక్ అనే అర్చకుడు కూడా ఉన్నట్లు సమాచారం. అయితే తిరిగి ఇటీవల కాలంలో ఎన్. కార్తీక్ అనే అర్చకుడు అమ్మవారి గర్భగుడిలో విధులు నిర్వహిస్తున్నారంటూ సమాచారం రావడంతో మనం ప్రతినిధి అక్కడ ఉన్న మిగిలిన అర్చకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గతంలో వ్యాపారవేత్తను అమ్మవారి గర్భగుడిలోకి పంపించిన ఘటనలో విధులు వేరే చోటికి మార్చిన ఎన్. కార్తీక్ అర్చకుడిని మరలా ఇప్పుడు అమ్మవారి గర్భగుడిలో విధులు నిర్వహించే విధంగా ఎవరు నియమించారు, దసరా నవరాత్రులు దగ్గర పడిన సమయంలో ఇదంతా ఈవో రామారావుకి తెలిసే జరుగుతుందా అని మనం ప్రతినిధి వివరాలు సేకరించారనే విషయం తెలుసుకున్న ఎన్. కార్తీక్ అనే అర్చకుడు మనం ప్రతినిధిని పలురకాలుగ దుర్భాషలాడడం పట్ల మీడియా ప్రతినిధులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. తనకు వైదిక కమిటీలో ముఖ్యులు, ప్రముఖులు తన వెనక (మిగతా 2లో..









## 17 నుండి అక్టోబర్ 1 వరకు

# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు

- స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత అను నినాదంతో ఈ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహణ
- అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ దివాస్
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, సెప్టెంబర్ 16, మనం బ్యూరో :** జిల్లాలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతాహి సేవా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. దేశ వ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతాహి సేవా కార్య క్రమాలు జరు గుతాయని, అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివాస్‌గా జరుపు కోవడం జరుగుతుందని తెలిపారు. స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత అను నినాదంతో ఈ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 17న ప్రారంభోత్సవం ఉంటుందని, 18 నుండి (మిగతా 2లో..



## మహిళా కార్యకర్తలకు మంత్రి నిమ్మల సమక్షంలో..

# గౌరవ సత్కారం

**పాలకొల్లు, సెప్టెంబర్ 16, మనం ప్రతినిధి :** పాలకొల్లు మండలం కాపవరంలో పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న మహిళా కార్యకర్తలకు నూతన వస్త్రాలు ఇచ్చి గౌరవించడం జరిగింది. మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామోహన్ సమక్షంలోగౌరవించడం జరిగింది . మాజీ సర్పంచ్ కోలాట వెంకట్రావు, మాజీ ఎంపీటీసీ పాల.విజయలక్ష్మి, కాపవరం వైస్ ప్రెసిడెంట్ అంగర వీరభద్ర కుమార్, ఎన్డీయే కూటమి నాయకులు బోనం చిన్న బాబు, యూ కబర్ధి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ ముందడుగు వేయటం స్ఫూర్తి దాయకమని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవిన్యూ, విపత్తుల నిర్వహణ, భూ పరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) ఆర్‌పి సిసోడియా అన్నారు.



## వరదల వేళ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ సేవలు

# స్ఫూర్తి దాయకం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా
- సింగ్ నగర్‌లో 2500 కుటుంబాలకు ఒక్కొక్కటీ రూ.1100 విలువైన వస్త్రాల పంపిణీ

**విజయవాడ సిటీ సెప్టెంబర్ 16 మనం ప్రతినిధి :** సోమవారం విజయవాడ సింగ్ నగర్ లో అసోసియేషన్ సమకూర్చిన వస్త్రాలను, సిసోడియా వరద బాధితులకు పంపిణీ చేసారు. ఒక్కొక్కటీ రూ.1100 విలువైన వస్త్రాల సంచిని 2500 కుటుంబాలకు పంపిణీ చేయగా, దానిలో ఒక చీర, లంగా, నైటీ ,లుంగీ, టవల్ అందించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ వరద రూపంలో ప్రకృతి ప్రకోపానికి గురైన సాటి మనుషులను ఆదుకొన డానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఉద్యోగులు ఇప్పటికే 25 లక్షల రూపా యల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించా రని, తాజాగా ఈ వితరణ కార్యక్రమాన్ని (మిగతా 2లో..

# దుర్గగుడిలో అర్చకుల గోల్మాల్ గోవిందా..!

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారంటూ, తనకు అండ దండలు అన్ని అతనే నన్ను చూసుకుంటారంటూ ధీమా వ్యక్త చేస్తున్నారు. ఎవరు నన్ను ఏమి చేయలేరు అంటూ కోపం వ్యక్తం చేశాడు. ఇప్పుడు దసరా నవరాత్రులు దగ్గర పడే సమయంలో ఎన్. కార్తీక్ అనే అర్చకుడు అమ్మవారి గర్భగుడిలో విధులు చేయడానికి వైదిక కమిటీ లో ఒక ప్రముఖుడి అండదండలేనా లేకపోతే ఈవో రామారావు ప్రోద్భలము కూడా ఉందా అనేది తెలియాల్సి ఉంది. ఈ సమయంలో ఎన్.కార్తీక్ అనే అర్చకుడు ఇంకెంతమంది ప్రముఖులను, వ్యాపారవేత్తలను అమ్మవారి గర్భగుడిలోకి తీసుకెళ్తాడో ఏమో అని భక్తులకు ఆందోళన కలిగిస్తుంది. ఇంత జరుగుతున్నా భారతదేశంలో గాని మన రాష్ట్రంలో గాని బిజెపి ప్రజా ప్రతినిధులు అందరూ హిందుత్వం లేదా హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం పాటుపడుతుంటే అమ్మవారి కృపతో శాసనసభ్యుడుగా గెలిచిన సుజనా చౌదరి మాత్రం దేవాలయంలో ఏమి జరుగుతున్న దృష్టిసారించక పోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన హిందుత్వం పై నిబద్ధత లేదని అర్థం అవుతుందని, తన పార్టీ విధానాలకు విరుద్ధంగా ప్రవర్తించటమే అని భక్తులు ఆగ్రహిస్తున్నారని వినికిడి. దుర్గమ్మ గుడిలో జరుగుతున్న అపచారాలపై, దేవాలయంలో జరుగుతున్న అక్రమాల గురించి ఎందుకని విచారించటం లేదు ఎందుకని ఈవోని ప్రశ్నించడం లేదు ఎమ్మెల్యే కి కూడా ఏమన్నా గుడి నుంచి ముడుపులు అందుతున్నాయా అని భక్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సుజనా చౌదరి దీని మీద తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

## వరదల వేళ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ సేవలు స్ఫూర్తి దాయకం

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ గోపాల్, జనరల్ సెక్రటరీ ఎం కృష్ణ ప్రసాద్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు శాఖ విజయవాడ డిఐజి ఎ.రవీంద్రనాద్, నెల్లూరు డిఐజి వి. కిరణ్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా రిజిస్ట్రార్ వి.ఎస్.ఆర్. ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ (మార్కెట్ వాల్యూ అండ్ ఆడిట్) కె.రామారావు, రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ అదికారలు, ఉద్యోగులు పాల్గొన్నారు. వరదల సమయంలో నిరంతరం సేవలు అందిస్తూ, బాధితులకు అండగా నిలిచిన సిసోడియను శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వర రావు ప్రత్యేకంగా సత్కరించారు. ఉదారత చూపుతూ ఇంత పెద్ద సంఖ్యలో వస్త్రాలను పంపిణీ చేయటం పట్ల సింగ్ నగర్ వాసులు ఆనందం వక్తం చేసారు.

# 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)



అక్టోబర్ 1 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ తాహి భగీదరిలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్కను నాటడం, మెప్మా, డ్వాక్రా, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్థానిక స్వచ్ఛతా కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యుత్, నీటిని ఆదా ప్లాస్టిక్ నిరోధం, తాగు నీటిని క్లోరినేషట్ చేయడం, ఆరోగ్యకరమైన జీవితం, తదితర అంశాలపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, పార్క్ లలో గ్రామలో సేల్ఫీ పాయింట్ లను ఏర్పాటు చేయడం, సాలిడ్ వేస్ట్ భవనాలకు పెయింటింగ్ చేయడం, అన్ని విద్యా సంస్థలలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించడం స్వచ్ఛ పంచాయత్, వార్డ్ లలో పోటీలు నిర్వహించడం ర్యాలీలు, మానవ హారం నిర్వహించడం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి ఉపయోగకరమైన వస్తువులను తయారు చేయడం, పర్యావరణ అనుకూలమైన వస్తువుల తయారీపై పాఠశాల విద్యార్థులకు నిపుణుల చేత వర్క్ షాప్ నిర్వహించాలన్నారు. విద్యార్థులు తయారుచేసిన వస్తువులను గాంధీ జయంతి రోజున ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ఆకర్షణీయ మైన వస్తువులను తయారు చేసిన వారికి నగదు బహుమతులు అంది స్తామన్నారు. సంపూర్ణ స్వచ్ఛతా – స్వచ్ఛతా లక్షిత్ కార్యక్రమంలో భాగంగా నీటి నిల్వలు ఉన్న చోట్లను గుర్తించి బ్లీచింగ్ చల్లడం, ఘన వ్యర్థాలను తరలించడం, పార్కుల, డ్రైనేజ్, రహదారుల, విద్యా సంస్థల, వాణిజ్య సముదాయాల క్లీనింగ్, పబ్లిక్ స్థలాల్లో సుందరీకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సఫాయి మిత్ర సురక్ష శివిర్ కార్యక్రమం లో భాగంగా వైద్య ఆరోగ్య సేవలు, పారిశుధ్య పని వారిని గుర్తించి పిపిఈ కిట్లను అందించడం, ప్రభుత్వ పథకాలను అందించడం, లబ్దిదారుని ఆయా పథకాలకు మాపింగ్ చేయడం, మొబైల్ హెల్త్ క్యాంపు ల నిర్వహణ, సఫాయి మిత్ర లకు ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాలల సురక్షా కార్యక్రమాలు, వాక్సినేషన్ డ్రైవ్, పోషకాహార పంపిణీ, హెల్త్ ఇన్సురెన్సు నమోదుకు సహకారం, స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాప్స్ , చివరిగా సన్మాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమాలు మూడు రకాలుగా అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపాలిటీలలో, నియోజకవర్గం పరిధిలో జరుగుతాయని, ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొనేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛ భారత్ దివాస్ ఉత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయని, ఈకార్యక్రమాలను ప్రణాళిక ప్రకారంగా నిర్వహించి విజయవంతం తెలిపారు.

# ప్రపంచంలో ఎనిమిదో వింత గత జగన్ ఐదేళ్ల పాలన

- పాలకొల్లు అభివృద్ధి పనులను పరిశీలించి,అధికారులకు దిశా నిర్దేశం
- రాష్ట్ర జలవనరుల శాఖ డాక్టరు నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు, సెప్టెంబర్ 16, మనం ప్రతినిధి :** సోమవారం పాలకొల్లు పట్టణంలో వంద పడకల ప్రభుత్వ హాస్పిటల్, బొండాడ వెంకటరాజు గుప్తా యన్టీఆర్ కళాక్షేత్రం, రామగుండం పార్కు, శంభుని చెరువు, బర్రేల్ గ్రౌండు, గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం పనులను సంబంధిత అధికారులతో కలసి పరిశీలించి, అధికార్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం అయిదు ఏళ్ళ పాలనలో రాష్ట్రంతో పాటు పాలకొల్లు నియోజకవర్గం ఇరవై ఏళ్లు వెనక్కి వెళ్లిందని, అడుగడుగునా విధ్వంసాలు, అభివృద్ధి జీరోగా స్పష్టంగా కనబడుతున్నాయని అన్నారు. ప్రపంచంలో ఏడు వింతలు తెలుసని, ఎనిమిదో వింత గత జగన్ ఐదేళ్ల పాలన తీరేనని మంత్రి అన్నారు.ఐదేళ్లలో వంద పడకల హాస్పిటల్, ఎన్టీఆర్ కళాక్షేత్రం, షాదీ ఖానా, గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం, ఏపిజే అబ్దుల్ కలాం పార్క్, రామగుండం పార్కు, మంచి నీటి పథకాలు పనులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం, బర్రెల గ్రౌండ్స్, తదితర వాటికి మెయింటెన్స్ లేక, నిర్మాణాలు జరగక అన్ని గాలికి వదిలేసారన్నారు.పాలకొల్లు వైద్య రంగానికి పెద్దపీట వేసి, ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో 1998 లో ముఖ్యమంత్రి చంద్రబాబు ముప్పయి పడకల హాస్పటల్ నుండి యాభై పడకల హాస్పిటల్ గా అప్ గ్రేడు చేశామన్నారు.2019 లో యాభై పడకల హాస్పటల్ నుంచి వంద పడకలగా అప్ గ్రేడుగా చేస్తూ నాబార్డు సహాయంతో రూ 12.60 కోట్లు నిధులు మంజూరు చేయించామని మంత్రి తెలిపారు. ఒక సంవత్సరం కాలంలో పూర్తి కావలసిన హాస్పిటల్ అయిదు ఏళ్లు అయినా పూర్తి కాలేదన్నారు. ప్రారంభం కాక ముందే రిపేర్లు, ప్యాచ్ వర్కులు చేసుకునుట దురదృష్టకరం అన్నారు. ప్రతివారం రివ్యూలు, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, అధికారులకు ఎప్పటికప్పుడు తాగు ఆదేశాల జారీ చేస్తూ, ప్రత్యేకంగా ఒక కన్సల్టెంటును నియమించి పనులు వేగంగా వంతంగా చేస్తున్నామన్నారు. పూర్తి మౌలిక సదుపాయాలతో త్వరలో వంద పడకల హాస్పిటల్ ను ప్రారంభోత్సవం చేసుకుని, పాలకొల్లు పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. యన్టీఆర్ టిడ్కో గృహాలే నా తొలి ప్రాధాన్యత అని, ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు యన్టీఆర్ టిడ్కో రాష్ట్రంలో 8 లక్షలు, పాలకొల్లులో 7,164 మంజూరు చేసి 95 శాతం పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వం అయిదు ఏళ్లలో మిగిలిన 5 శాతం పూర్తి చేయలేకపోయిందని మంత్రి తెలిపారు. నిరుపేదలు,మహిలు, మధ్యతరగతి కుటుంబాల మీద గత ప్రభుత్వానికి మనసు రాలేదని ఎంతో కక్ష తీర్చుకున్నారని మంత్రి తెలిపారు. ప్రతి లబ్ధిదారుల మీద ఫ్లాట్ కు రూ 3.65 లక్షలు చొప్పున రుణం తీసుకుని, ప్రతి లబ్ధిదారునికి ఇరవై ఏళ్ళు కట్టుకునేలా 10 లక్షల రుణం నేత్తిమీద పెట్టారని మంత్రి తెలిపారు.

పాలకొల్లు టిడ్కో 7,164 గృహాలు మీద రూ 160 కోట్లు రుణం తీసుకుని పక్కదారి మళ్ళించారని, కనీసం అర బస్తా సిమెంటు గాని పనులు జరగలేదని కాని వారి పార్టీ రంగులు మాత్రం వేసుకున్నారని అన్నారు. వచ్చేవారం పురపాలక శాఖ మంత్రి పొంగులేటి నారాయణ పాలకొల్లు టిడ్కో గృహాలకు తీసుకువచ్చి మొత్తం గృహాలను పరిశీలన చేయించి, అధికారులతో రివ్యూ పెట్టించి సాధ్యమైనంత తొందరగా గృహాలకు మిగిలిన బ్యాలన్సు పనులు పూర్తి చేయించి నిరుపేదల స్వంత ఇంటి కలను నిజం చేసి, అందరు చేత గృహ ప్రవేశాలు చేయిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి చైర్మన్ అంగర రామ్మోహన్, ఏపి మెడికల్ కార్పొరేషన్ ఈ ఈ బి.వి.గిరి, డిఈ యం.శ్రీనివాస రెడ్డి, పురపాలక సంఘం కమీషనరు బి.విజయ సారథి, ఆసుపత్రి సూపరిండెంటు డా.ఓ రవి కుమార్, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్థి, బోణం చినబాబు, పితాని వెంకట్, ధానాని సూర్య ప్రకాశ రావు, కర్నేని గౌరు నాయుడు, శిడగం సురేంద్ర, పొట్నూరి శ్రీనివాస్, చినమిల్లి గణపతి రావు, అంగర చిన్ని, అప్పారి ఉమా మహేశ్వర రావు, సచివాలయం, మున్సిపాలిటీ, హాస్పిటల్ సిబ్బంది, టిడిపి,బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అనిశ్చితి మధ్య విజయవాడలో మిశ్రమ సెంటిమెంట్లు

**గాంధీనగర్, సెప్టెంబర్ 16 మనంన్యూస్ :** ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ అనిశ్చిత్ ఇండెక్స్ 2024ని విడుదల చేసింది. ఆర్థిక అనిశ్చితిని నిర్వహిం చడంలో విజయవాడ యొక్క ప్రత్యేక వైఖరిని ఈ నివేదిక వెల్లడించింది. ఆర్థిక అనిశ్చితి విషయానికొస్తే, 93 శాతం విజయవాడ స్పందనదారులు రాబోయే ఐదేళ్లలో ఆర్థిక అస్థిరత స్థాయిని అంచనా వేస్తున్నారు. జాతీయ సెంటిమెంట్ 88 శాతం కంటే కొంచెం ఎక్కువ నిరాశావాదం ఇక్కడ కనిపిస్తుంది. విజయవాడలో పని షెడ్యూల్ అనిశ్చితి కూడా ఎక్కువగా కనిపించింది. 51 శాతం మంది ఉద్యోగులు కొత్త పనులు లేదా అంశాల పరంగా అనూహ్యతను ఎదుర్కొంటున్నారు. జాతీయ సగటు 43 శాతంతో పోలిస్తే, ఇది మరింత సవాలుతో కూడిన పని వాతావరణాన్ని సూచిస్తుంది. కేవలం 43 శాతం మంది వ్యాపారులు మాత్రమే తమ వ్యాపార స్థిరత్వం, వృద్ధిపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# 5000 మందికి మహా అన్నదానం



**జగ్గంపేట, సెప్టెంబర్ 16 మనంన్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక గోకవరం రోడ్డులో గల శ్రీ గణేష్ కృష్ణ టాక్సీ స్టాండ్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మురి సత్తిబాబు ఆధ్వర్యంలో గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు నిర్విరామంగా పూజలు నిర్వహించారు. సోమవారం 5000 మందికి మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించి 18వ తేదీ బుధవారం గణనాథుడి నిమజ్జన కార్యక్రమం పూర్తి చేస్తామని అన్నారు. మానవాళినిపకృతి వైపరీత్యాలనుండి వివిధ వైరస్ల నుండి రుగ్మతల నుండి కాపాడి ప్రజలందరూ సుభిక్షంగా ఉండే విధంగా ఆ గణనాథుడు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఏ లోవరాజు, ఉప్పులూరి రామకృష్ణ, మేడి పోయిన వెంకటేష్, కొత్త శేషు, మండపాక శశి కుమార్, రాజాన సతీష్, మద్దూరి రమణ, పురంశెట్టి స్వామి, హబీబ్, విష్ణు, ముద్దాడ దొర, వి. రామకృష్ణ, గట్టి దుర్గాప్రసాద్, సంకబత్తుల నాగ మణికంఠ, కామిరెడ్డి రాజు, కోళ్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ

- ఎస్ఎస్ బ్యాట్మెంటన్ నిర్వాహకులు, లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం కార్యదర్శి చనుమోలు



**నాగభూషణం సహకారంతో తేజస్విని హాస్పిటల్ ఆధ్వర్యంలో**

**మైలవరం, సెప్టెంబర్ 16 మనం న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాల వల్ల వరదలు దాటికి సర్వస్వం కోల్పోయిన పలువురు కి స్థానిక తేజస్విని హాస్పటల్ వైద్యులు సతీష్ బాబు, ఇందిరా ప్రియదర్శనీయలు నెలకు సరిపడా నిత్యవసరాలను పంపిణీ చేశారు. రోగులకు వైద్యం చేయటమే కాదు ఆపత్కాలంలో ఆదుకునే మనస్తత్వం కూడా కలదని ఈ దంపతులు నిరూపించారు. ఈ సందర్భంగా మైలవరంలోని పలువురు ఈ దంపతులను అభినందిస్తున్నారు.

# ప్రజా న్యాయవాది బొజ్జా తారకంకు ఘన నివాళులు




**కడియం, సెప్టెంబర్ 16 మనం న్యూస్ :** మండలంలోని పొట్టిలంక గ్రామంలో కమిటీ హాల్ ఆవరణంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో బొజ్జా తారకం వర్ధంతి సోమవారం జరిగింది. తారకం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా వెంకటరత్న రాజు మాట్లాడుతూ తారకం పుట్టింది అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినా జీవితమంతా తెలంగాణలోనే గడిపరన్నారు. హైదరాబాదులోని హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తూనే తెలంగాణ ప్రాంతంలో అంబేద్కర్ యువజన సంఘాలు ఏర్పాటు చేసి దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగినప్పుడు దళితులు చేస్తున్న ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ కోర్టులో న్యాయపోరాటం చేసేవారన్నారు. దళుతలపై జరిగిన దాడుల పోరాటాలకు న్యాయకత్వం వహించిన అలుపెరుగని దళిత ఉద్యమ రథసారధి తారకం నిలిచారన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను, స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోణాల లజార్, రెముళ్ళ జోసెఫ్, న్యాయవాది బడుగు సత్తిబాబు, నక్కా చంటి బాబు, బెల్లమను శివాజీ, నక్కా రత్నరాజు, రెముళ్ళ యేసు, దాసి మహేష్, నెరిమెల్లి ప్రవీణ్ కుమార్, దాసి సుభాష్, రెముళ్ళ అరుణ్ కుమార్, గుర్రం సంజీవ్, మెడిద ఎజ్రా శేఖర్, బడుగు అభినయ్, నక్కా అమర్ కుమార్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ పనిముట్లు అందజేత



**ముసునూరు, సెప్టెంబర్ 16 మనం న్యూస్ :** టిడిపి కొర్లగుంట గ్రామ నాయకులు సేవా దృక్పథంతో అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం పనిము ట్లను అందించారు. మండలంలోని కొర్లకుంట శివారు అప్పారావుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సర్వీసు ఉన్నప్పటికీ ఆ కేంద్రంలో ఉన్న లైట్లు, వైర్లు, ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు పనిచేయడంలేదు. నిరుపయోగంగా ఉన్న కేంద్రానికి విద్యుత్ సౌకర్యం పనిముట్లను టిడిపి గ్రామ నాయకులు పొట్లూరి మహేంద్రవర్మ, లక్ష్మీప్రసన్న ఇరువురు కలిసి తమ సొంత నిధులు ఖర్చుపెట్టి కొనుగోలు చేసి అందించారు. ఈ కార్యక్రమంలో యాదవ శివ నాగేంద్ర, గోళ్ల వెంకటరామయ్య, పొట్లూరి వాసుదేవరావు, రంగారావు పాల్గొన్నారు.

## ఘనంగా కోడెల శివప్రసాద్ వర్ధంతి కార్యక్రమం



మైలవరం, సెప్టెంబర్ 16 మనం న్యూస్ : స్థానికం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కోడెల శివప్రసాద్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్‌కు వాటర్ ఫిల్టర్ పదివేల రూపాయల నగదు విరాళం

- వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు నెట్టెం రఘురాం



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 16 మనం న్యూస్ : జగ్గయ్యపేట పట్టణంలోని అన్న కాంటీన్ కు జగ్గయ్య పేట మండలం గుండ బోయిన పాలెం గ్రామానికి చెందిన బిల్డర్ జవ్వాజి చెన్నకేశవరావు వారి మనవడు జవ్వాజి యవన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా 40 వేల రూపాయల విలువగల వాటర్ ఫిల్టర్ మరియు అన్న సమారాధనకు గాను పదివేల రూపాయలను విరాళంగా అందజేశారు. సోమవారం పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద వాటర్ ఫిల్టర్ ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ,మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం నేతలు గింజపల్లి రమేష్ , పద్మనాభునికుటుంబరావు ధూళిపాళ్ల లక్ష్మణరావు గింజపల్లి వెంకటరామయ్య సూర్యదేవర రాంప్రసాద్ కొర్రకూటి సైదులు తదితర నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

## రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ కార్యక్రమం





జగ్గయ్యపేట, సెప్టెంబర్ 16 మనం న్యూస్ : స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా జగ్గయ్యపేట మండలంలోని రాంకో సిమెంట్ కర్మాగారంలో రాంకో సిమెంట్ ప్రెసి డెంట్ ఆశిష్ కుమార్ శ్రీ వాస్తవ ఆధ్వర్యంలో ఉద్యోగులు కార్మికులు కలిసి పెద్ద సం ఖ్యలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆశిష్ కుమార్ శ్రీవత్సవ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంర క్షించాలని అప్పుడు ప్రకృతి మనకి సహకరిస్తుందని అన్నారు. మొక్కలను పెంచి వాటిని సంరక్షిస్తే కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని రాంకో సిమెంట్స్ యాజమాన్యం తూచా తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ ఎస్ విఆర్‌కె మూర్తి రావు, సీనియర్ జిఎం అకౌంట్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఫరూక్ మహ మ్మద్, సీనియర్ డిజిఎం హెచ్‌ఆర్ ఎం రామకృష్ణ సాయి, తదితర హెచ్వోడీలు ఉద్యోగ ప్రముఖులు యూనియన్ సభ్యులు రాంకో కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యధికంగా 50,000కు పైగా కార్నియా మార్పిడి చేసిన ఎల్వీపీఈఐ





గాంధీనగర్, సెప్టెంబర్ 16 మనం న్యూస్ : ప్రపంచంలో ఏ సంస్థకూడా ఎన్నడూ సాధించని విధంగా అత్యధిక కార్నియా మార్పిడులు చేసిన విశిష్టతను ఎల్విపిఈఐలోని శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ సాధించింది. ఈ సందర్భంగా నగరంలోని కోడే వెంకట చౌదరి ప్రాంగణం దరి ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్లో జరిగిన కార్యక్రమంలో ఎల్విపిఈఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ మాట్లాడుతూ 1987లో స్థాపించినప్పటి నుంచి ఎల్విపిఈఐ 50,000కు పైగా కార్నియా మార్పిడులు చేసిందని తెలిపారు. శాంతిలాల్ సంఘ్వి కార్నియా ఇన్స్టిట్యూట్ (ఎస్ఎస్సిఐ). ఒక ప్రపంచ వనరుల కేంద్రంగా.. ఆశించబడిన ఈ కేంద్రం ప్రపంచంలోని కార్నియా వైకల్యం మరియు అంధత్వ కారణాలు మరియు రూపాలన్నిటినీ ప్రభావితం చెయ్యడానికి పనిచేస్తుందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా కార్నియా సంరక్షణా సౌకర్యాల సామర్థ్య నిర్మాణం అభివృద్ధికై ఒక పెద్ద వనరు అన్నారు. భారతదేశంలో వ్యాపించిన, నాలుగు నేత్రనిధులు రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి, హైదరాబాద్ మోహ్సిన్ నేత్రనిధి, విశాఖపట్నం దృష్టి దాన్ నేత్రనిధి, భుబనేశ్వర్ టికెఈబి విజయవాడ ప్రస్తుతం ప్రతి సంవత్సరం 12,000కు పైగా నేత్రదానాలను అందుకుంటున్నాయన్నారు.

వీటి సఫలతవలన, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ఒడిషా రాష్ట్రాలలో కార్నియా మార్పిడులకొరకు వెయిటింగ్ లిస్ట్ లేదని చెప్పారు. శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా ప్రవీణ్ వద్దవల్లి మాట్లాడుతూ కార్నియా వ్యాధుల ఫలితంగా వచ్చే కంటి సమస్యలకు సరైన చికిత్స అందుబాటును కొనసాగిం చడంపై శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ కేంద్రీకరిస్తుంది," అన్నారు.

# గణపతికి ఘనవీడ్కోలు

- సముద్రతీరాన భారీ నిమజ్జన కార్యక్రమాలు • యువకులు కోలాహలం



యు.కొత్తపల్లి, సెప్టెంబర్ 16 మనం న్యూస్ : సర్వ విఘ్నాలను తొలగించే పార్వతీ తనయుడు,దైవ సైన్యా ధ్యక్షుడు,తొలి పూజలందే దైవం అయిన వినాయకుడికి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా యు కొత్తపల్లి మండలంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గణపతి భక్తులు గణనాథుడికి ఘన వీడ్కోలు పలికారు. ఉప్పాడ సముద్రం సుబ్బంపేట తీరాన గణనాథుడికి పెద్దఎత్తున నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలో 17 గ్రామాల నుంచే కాకుండా,జిల్లా నలుమూలల నుంచి గ్రామాల్లో గణనాథుడిని ఊరేగించి ఉప్పాడ,ఎస్. పి. జి. ఎల్ శివారు,నేమం, లైట్ హౌస్ బీచ్ సముద్ర తీరానికి తీసుకు వచ్చి నిమజ్జనం కార్యక్ర మాలు భక్తులు వైభవంగా నిర్వహిం చారు.భారీ స్థాయిలో యువకులు పాల్గొని ఊరేగింపులో నృత్యాలు, తీన్మార్, మేళతాళాలు, బాణాసం చాతో వివిధ గణపతులతో కోలాహలంగా సముద్రతీరానికి తీసుకువచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా తీరప్రాంతంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,పిఠాపురం సీఐ సారధ్యంలో, కొత్తపల్లి ఎస్సై తన సిబ్బందితో నిఘా పెట్టారు.ఒక పక్క నిమజ్జన కార్యక్రమాలు మరో పక్క గ్రామాల్లో భారీ అన్న దాన కార్యక్రమాలు భక్తులు నిర్వహిం చారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది విగ్రహాలు సముద్రంలో నిమజ్జనం చేశారు. ట్రాక్టర్లు,లారీలు,ఆటోలు,కార్లు, ద్విచక్ర వాహనాలతో కాకినాడ బీచ్ రోడ్డు కిక్కిరిసింది. అనంతరం సాయంత్రం ఆయా గ్రామాల్లో గణనాథుడు లడ్డూను దక్కించుకు నేందుకు భక్తులు వేలంపాటలో పోటీపడ్డారు.

## వరద బాధితులకు దాతలు అందిస్తున్న సేవలు అమూల్యం : ఎస్ ఐ జనార్ధన్

హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 16 మనం న్యూస్ : బుడమేరు వరదల వల్ల నిరాశ్రయులైన రంగయ్య అప్పారావుపేట గ్రామంలోని వరద బాధితులకు జ్వలిత డాట్ కామ్ ఆధ్వర్యంలో బట్టలు, బకెట్, మగ్గు, డబ్బా, భోజనం ప్లేట్, స్టీల్ ప్లేట్లు అందజేయటం చేయడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హను మాన్ జంక్షన్ ఎస్సై ఏడిఎల్ జనార్ధన్ బాధితులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్వలిత డాట్ కామ్ వ్యవస్థాపకులు దుట్టా శమంతకమణి, దుట్టా రవిబాబు, బోయపాటి ప్రసాద్, లింగం శ్రీధర్, పరుచూరి రామకృష్ణ, కొల్లిపర శ్రీనివాస్, సర్పంచ్ కాకొల్లు అన్నామణి,కాకొల్లు శేఖర్, ఆలూరి బాబు తదితరులు పాల్గొన్నారు. రంగయ్య అప్పారావుపేట ఉపసర్పంచ్ నల్లిబోయిన శ్రీనివాసరావు 150 మందికి భోజనం ఏర్పాటు చేశారు.



### సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో

# రాచరికపు పోకడల రద్దుకు శ్రీకారం

**రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా**





**విజయవాడ సిటీ సెప్టెంబర్ 16 మనం ప్రతినిధి** : పారదర్శకతతో కూడిన మర్యాద పూర్వక సేవలే లక్ష్యం. రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల ద్వారా ప్రజలకు మరింత స్నేహ, మర్యాద పూర్వక వాతావరణం కల్పించడమే తమ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా అన్నారు. విజయవాడ గుణదల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం సబ్ రిజిస్ట్రార్ ప్రత్యేక పోడియం తొలగించే కార్యక్రమానికి సిసోడియా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వయంగా పోడియం తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం మీడియా ప్రతినిధులతో సిసోడియా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజాసేవకులే అనే భావన ప్రజలలో కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో రిజిస్టార్ పోడియం చూస్తే ప్రజలకు మనం కోర్టులో ఉన్నామనే భావన కలగకుండా ఉండేందుకే ఇటువంటి మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ కాలం నాటి రాచరిక పోకడలు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలలో నేటికీ కొనసాగుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులు ప్రజల మనోభావాలలో కొంత అభద్రత, భయాందోళన వాతావరణాన్ని కల్పించే అవకాశం ఉందన్నారు. ఉద్యోగులు, అధికారుల సమానత్వంతో క్రయవిక్రయదారులు మర్యాదపూర్వకమైన సేవలను పొందగలుగుతున్నామనే భావన కల్పించగలుగుతామన్నారు. ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని కల్పిస్తున్న క్రయవిక్రయదారులను ఎంతో మర్యాదపూర్వకంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గత రాచరిక పోకడలకు స్వస్తి పలికేందుకు రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆసనాలు, పోడియంలను తొలగించి ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో మాదిరి అదే తరహా సౌకర్యాలను రిజిస్టార్ కార్యాలయాలలో కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నామని, ఫలితంగా క్రయవిక్రయదారులు మంచి వాతావరణంలో సేవలను పొందగలుగుతారన్నారు. అత్యంత పారదర్శకతను పాటించేలా అన్ని చర్యలను తీసు కుంటున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో రాచరిక పోకడలకు స్వస్తి పలికి సాధారణ, స్నేహపూర్వక వాతావరణం కల్పించాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశమన్నారు. ఇటువంటి సంస్కరణలు ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా నిలుస్తాయన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని అధికారులు ప్రజాసేవకులే అన్న భావన కల్పించగలుగుతా మన్నారు. నిస్వార్థమైన సేవలందించి ప్రజల నుండి మన్ననలను పొందేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని గద్దె రామ్మోహన్ కోరారు. కార్యక్రమంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ కమీషనర్ శేషగిరి బాబు, విజయవాడ డిఐజి రవీంద్రనాథ్, ఎన్టీఆర్ జిల్లా రిజిస్ట్రార్ విఎస్ఆర్ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ (ఆడిట్) కె రామారావు, గుణదల సబ్ రిజిస్ట్రార్లు కే.ప్రసాదరావు, ఎం. కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ లైన్‌ను మార్చాలని ప్రజల విజ్ఞప్తి

**11 కె.వి.కరెంటు లైన్‌ను ఇళ్లు మధ్య నుండి తొలగించాలని**

**జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్‌ను కోరిన కాండ్రేగుల గ్రామ ప్రజలు**

**జగ్గంపేట, సెప్టెంబర్ 16 మనంన్యూస్ :** మండలం కాండ్రేగుల గ్రామంలో స్థానిక వినాయక నగర్ లో ఇళ్ళ మధ్య నుంచి 11 కె. వి. కరెంటు లైన్ తొలగించే విధంగా కృషి చేయాలని జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారిని కోరిన కాండ్రేగుల గ్రామ ప్రజలు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా కాలనీలో ఈ లెవెన్ కె. వి. కరెంట్ లైన్ చాలా క్రింద నుండి వేశారు అని, చేతికి అందేవిధంగా ఉండటం వల్ల జనం ఇబ్బంది పడుతున్నారు అని, 11 కె. వి. లైన్ వల్ల చాలా ప్రమాదాలు మా ఊర్లో జరుగుతున్నాయని, గత ఎనిమిది నెలల క్రితం ఇరిపాక గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ డ్రైవర్ ఈ రోడ్డున వచ్చి 11 కె. వి. వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని, ఇల్లు కట్టడానికి వచ్చిన తాపీ మేస్త్రి కి కరెంట్ షాక్ కొట్టిందని , గత పది సంవత్సరాల నుంచి ఎమ్మెల్యేల చుట్టూ తిరిగామని మా సమస్య తీరలేదని చెప్పడం జరిగింది. తుమ్మలపల్లి రమేష్ వెంటనే స్పందించి ఎలక్ట్రికల్ డి. ఇ.తో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించడం జరిగింది, సాధ్యమైనంత త్వరగా ఈ 11 కె. వి. కరెంట్ లైన్ ను ఇళ్ల మధ్య నుంచి కాకుండా వేరే ప్రదేశం నుంచి పంపే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమస్య పై డి. ఇ. సానుకూలంగా స్పందించారు.



# సరపల్లి వద్ద ఏలూరు కాలువ గండి పూడ్చాలి

**రైతు, కౌలు రైతు సంఘాలు**



**గన్నవరం, సెప్టెంబర్ 16 మనం న్యూస్ :** బుడమేరు, ఏలూరు కాలువ ముంపు నష్టాలకు సంబంధించి ఎన్యూమరేషన్ సక్రమంగా జరగలేదని, ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి పదివేల రూపాయల సాయం ఏమూలకూ చాలదని, పరిహారాన్ని పెంచి ఇవ్వాలని ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘాల రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. రైతు సంఘాల బృందం సోమవారం గన్నవరం మండలం కేసరపల్లి వద్ద ఏలూరు కాలువకు పడిన గండిని పరిశీలించి నీట మునిగిన, మునుగుతున్న పొలాలను పరిశీలించింది. దాంతోపాటు బృందం గన్నవరం నియోజకవర్గంలోని బుడమేరు పరిధిలోని వెల్దిపాడు, ఎలకపాడు, ఉంగుటూరు, కొయ్యగూరపాడు, ఓంద్రపాడు, ఆముదాలపల్లి, చేగుర్తిపాడు, కంద్రిక, పుట్టగుంట మోపర్రు, జన్నపాడు, తుమ్మలపల్లి, పెదలింగాల, ఓగిరాల, ఆరుగొలను, అరిపిరాల, కొరిపిరాలలోగల బుడమేరు పరిధిలోని ముంపు పొలాలను పరిశీలించింది.

అనంతరం బఅందం గన్నవరంలో విలేకరుల సమావేశం నిర్వహించింది. సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై. కేశవరావు మాట్లాడుతూ.. బుడమేరు ముంపుపై 1960 నుంచి ఆయా ప్రభుత్వాలు మిత్రా కమిటీ, బుర్రా కమిటీ, శివరామకృష్ణ కమిటీలు వేశాయని, కానీ ఆ కమిటీలు తమ నివేదికలో వెల్లడించిన అంశాలను వదిలేశాయని అన్నారు. 20 వేల క్యూసెక్కుల ప్రవాహాన్ని మాత్రమే తట్టుకునే బుడమేరులో అనేక వాగులు, కాలువల కలిసి 48 వేల క్యూసెక్కుల నీటితో వరద వెల్లువెత్తిందని, ఫలితంగా విజయవాడ ముంపునకు గురవడం జరిగాయనన్నారు. ఇలాంటి పరిస్థితులను గుర్తించిన కమిషన్లు ఆనాడే వంపులు (వంకర) తొలగించి కేసరపల్లి వరకూ తిన్నగా డ్రెయిన్ నిర్మించాలని సూచించాయన్నారు. దానిని పాటించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ప్రస్తుతం బుడమేరుకుగానీ, దానితో అనుసంధానమైన కాలువలు, వాగులకు దాదాపు 30 చోట్ల గండ్లు పడ్డాయని, ఈ పరిధిలోనే మరో 30 చెరువులకు గండ్లు పడ్డాయని తెలిపారు. ఈ కారణంగా 5.67 లక్షల ఎకరాలు ముంపు బారిన పడ్డాయన్నారు. ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ.. ప్రతి రైతూ పొలంపై 25 వేల నుంచి రూ.30 వేల వరకూ పెట్టుబడి పెట్టాడని, కౌలు రైతు కౌలు సహా ఇంకా అదనంగా పెట్టవలసి వచ్చిందన్నారు. ఎన్యూమరేషన్లో వాస్తవ సాగుదార్లను వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ.10 వేలు సాయం ఏ మూలకూ సరిపోదని అన్నారు. ఈ సాయం కూడా 33 శాతం నష్టం జరగాలని, గ్రామాన్ని యూనిట్గా తీసుకుంటామని చెపుతున్నారని, ఈ విధానం రైతుకు ఎనలేని నష్టం చేకూర్చుతుందని అన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కఅష్ణయ్య మాట్లాడుతూ.. గతం నుంచీ పాలవర్గాలు బుడమేరును నిర్లక్షం చేశాయని , నిధులను దుర్వినియోగం చేశాయని విమర్శించారు. ముంపు బారిన పడకుండా ఏం చేస్తే బావుంటుందో ఆలోచించాలన్నారు. వరదలు పల్లెలను పట్టణాలను ఊడ్చిపెడుతుంటే.. ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పే పాలకులు సాంకేతిక నైపుణ్యాన్ని, యంత్రాలను ఉపయోగించుకోలేని స్థితిలో ఉండటం సిగ్గుచేటని అన్నారు. ఈ పరిశీలనలో ఎపి రైతు సంఘం కఅష్ణా జిల్లా అధ్యక్షులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు తెల్లాకుల వెంకట లక్ష్మణస్వామి, బాపులపాడు రైతు నాయకులు బేతా శ్రీనివాసరావు, సాంబశివరావు, గన్నవరం మండల రైతు సంఘం కార్యదర్శి సూరగాని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎండి నుంచి 105 4జి, హెచ్‌ఎండి 110 4జి ఫోన్లు



**గాంధీనగర్, సెప్టెంబర్ 16 మనం న్యూస్ :** హెచ్ఎండి;105 4జి హెచ్ఎండి 110 4జిలను ఇప్పుడు హెచ్ఎండి పరిచయం చేసింది. యూట్యూబ్, యూట్యూబ్ మ్యూజిక్, యూట్యూబ్ షార్ట్స్;ని;క్లౌడ్ ఫోన్ యాప్ ద్వారా మునివేళ్లపై అందించేలా దీనిని తీర్చిదిద్దారు. ఇది ప్రతి ఒక్కరికీ ఆధునిక సౌలభ్యం, వినోదాన్ని అందించడానికి రూపొందించబడింది. ముందుగా లోడ్ చేసిన యాప్ ద్వారా ఇంటర్నెట్ యాక్సెస్ లేకుండా సురక్షితమైన యుపిఐ లావాదేవీలను నిర్వహించగల సామర్థ్యం ఈ ఫోన్‌లను ప్రత్యేకంగా నిలుపుతుంది. ఒక సంవత్సరం రీప్లేస్మెంట్;హామీతో ఇవి లభిస్తాయని హెచ్ఎండి ఇండియా ఏపీఏసీ సీఈఓ అండ్ విపి;రవి కున్వర్ తెలిపారు.

## లంకలకోడేరులో 54 వేల రూపాయలు పలికిన వినాయకుడి లడ్డు పాట



**పాలకొల్లు, సెప్టెంబర్ 16, మనం ప్రతినిధి:** పాలకొల్లు మండలం లంకలకోడేరు శివాలయం వద్ద తొమ్మిది రోజులపాటు వినాయక చవితి గణేష్ ఉత్సవాలు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. 18వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన వినాయకుడి లడ్డు 54 వేల రూపాయలకు గ్రామానికి చెందిన ఎంఈఓ గంగాధర్ శర్మ వేలంపాటలో పాడుకుని దక్కించుకున్నారు. అదేవిధంగా మహిళల కోసం నిర్వహించిన కోవాలడ్డు 20000 రూపాయలకు చేకూరి వైష్ణవి వేలంపాట పాడుకుని దక్కించుకున్నారు. ఆలయ అర్చకులు చంటి శివ బాబు తొమ్మిది రోజులపాటు పూజలు దిగ్విజయంగా నిర్వహించారు. విగ్రహాన్ని వశిష్ట గోదావరి లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మురళి కృష్ణంరాజు, రౌతు కృష్ణ, వెంకటపతి రాజు, శర్మ, సుబ్బరాజు, అధిక సంఖ్యలో మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ఆశాజ్యోతిలో ఎన్ఆర్ఐ చింతల నాగ సుమంత్ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 16 మనం న్యూస్ :** బాపులపాడు మండలం కానుమోలు మాజీ సర్పంచ్ చింతల వెంకట శివ అప్పారావు, రమాదేవి దంపతుల కుమారుడు ఎన్ ఆర్ ఐ చింతల నాగ వెంకట శివ సుమంత్ జన్మదినం సందర్భంగా హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు సోమవారం విందు బోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి డైరెక్టర్ మాధవీ లత, వేగిరెడ్డి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## 36,200కు గణేష్ లడ్డు దక్కించుకున్న వడ్డి వాసవి



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 16 మనం న్యూస్ :** హనుమాన్ జంక్షన్ చుట్టు పక్కల గ్రామాల్లో వినాయక చవితి 9 రోజులపాటు ఊత్సవాలు వైభవంగా నిర్వహించారు. వినాయకునికి అలంకారాలు భక్తి శ్రద్ధలతో చేశారు. భక్తులకు అన్నసమారాధన లు నిర్వహించారు. వినాయకునికి ప్రసాదంగా పెట్టిన లడ్డు వేలంపాటలు నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ అప్పనవీడు ఏలూరు రోడ్ గాంధీ నగర్ లో నిర్వహించిన లడ్డు వేలంపాటలో తెలుగు దేశం పార్టీ నాయకురాలు వడ్డి వాసవి 36,200 రూపాయలకు వేలంలోపాడి లడ్డు దక్కించుకున్నారు. ఈ ప్రాంతంలో వినాయకుని విగ్రహాలవద్ద పాడిన పాటలలో 36,200 రూపాయలు అత్యధికం. ఈ సందర్భంగా వేలం పాటలో స్వామి వారి లడ్డు దక్కించుకున్న వడ్డి వాసవిని నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక సేవా సమితి సభ్యులు మోగంటి వేంకటేశ్వరరావు (కొండ) మోగంటి జయరాం కుమార్, మోగంటి పవన్ కుమార్, గరికపాటి నాగేశ్వరరావు (చంటి) గుడిసేవ ప్రభు కుమార్, చలమలశెట్టి రాజేష్, చలమలశెట్టి నాగరాజు, గుడిసేవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం విగ్రహాన్ని ఊరేగింపు గా తీసుకువెళ్ళి పెరికీడు వంతెన వద్ద ఏలూరు కాలువలో నిమజ్జనం చేశారు.